నమ్మి నమ్మకపో నిజంగా జరిగిన

# "కాకమ్మ కథ"

రచన: పాలపర్తి సుముఖేశ్వరరావు

కనిపించేదీ కనిపించనిదీ అందం—ఆనందాన్నిస్తుంది. కనిపించేది కనిపించి ఆనందాన్నియిస్తాంది. కనుపించని దానికోసం—

గిరగిర తిరిగే రంగులరాట్నాన్ని ఎగిరి అందుకున్నట్టు పరిగెత్తే కాలాన్ని గెంతి అందుకోగా— కాలం తిరుగుతూంది. ఒకసారి యుగాలు తిరిగాయి. యుగాలలో భాగాలు తిరిగాయి. సంవత్సరాలు కదిలాయి సంవత్సరాలలో భాగాలు కదిలాయి. మళ్ళీ మొదటి చోటికి వచ్చేస్తున్నప్పుడు ఒక సంవత్సరంలో భాగంలో ఒకరోజు ఒకప్పుడు ఒక వాన కురిసింది.

'వాన కురిసింది. ఆవూళ్ళో చెరువుగట్టున చెట్టు వానలో తడిసింది. ఆకులవెంట నీరు జారి చెరువులోపడి అలలు రేపుతూంది. చెట్టు కొమ్మమీద రెండుకాకులు అలలు చూశాయి. ఆడకాకి తనమీది నీటిని దులుపుకుంటూ రెక్కలు తపతప కొట్టుకుంది. దాన్ని చూసి మొగకాకి సంబరపడింది. 'అలా అయ్యావేమిటి' అంది ఆడకాకి.

'ఇది ఆనందం!... నీకూ నాకు ఏమీ తెలియదు. ఆలోచించడం తెలియదు. అసలు ఆలోచించడానికి మనకి మెదడు చాలదు. అది మనదురదృష్టం...మనుషులు ఎంత బాగా ఆలోచిస్తారనుకున్నావు?... అది వాళ్ళ అదృష్టం... అంది మొగకాకి ఆడకాకి ఆశ్చర్యపోయింది.

'అలాగా...' అంది అంత ఆశ్చర్యంలోనూ'

'మరే!... ఒక్క ఆలోచించడమే కాదు... వాళ్లు మనకంటె చాలా ముందుకుపోయారు— వాళ్ళలో కవులుగూడా వున్నారు.

'అంటే...'

'కవులు...అంటే బాగా ఆనందించేవాళ్ళు. వాళ్లు ఆనందిస్తారు వాళ్లు విచారపడతారు. హృదయం వాళ్లకు వుంటుంది. దాంతో వాళ్లు రకరకాలుగా అవుతుంటారు. సంతోషం, సుఖం, విచారం ... ఇలాంటివి బోలెడు...' అంది మొగకాకి.

'ఊఁ!...' అంది ఆడకాకి.

'ఆకుల కొసల్లోంచి వాననీళ్ళు బొట్లుగా చెట్లోపడుతున్నాయా! ... అదుగో అటు చూడు...ఆకాశాన మబ్బులు గజిబిజిగా అల్లుకుపోయాయా!... వాటిమధ్య మెరుపు తీగలు మెరిసిపోతున్నాయా!... అటు ఇంద్రధనుస్సు ఏడురంగుల్లో వేగిరంగులు చూపుతూంది గిన్నెలయానికి కొద్దిగా పైన జిలుగు కొనలు మణిమాలల్లా మెరిసిపోతున్నాయి. అబ్బ!... వీటన్నిటినీ చూసి ఆనందించటం నాకు చేతకాదు. ఇప్పుడేకనక ఒక కవి వుంటేనా ఎంత ఆనందించే వాడనుకున్నావ్!— తన ప్రియురాలిమీద గొప్ప కావ్యం రాసి పారేశేవాడు... నేనొక కవినైవుంటే నిన్ను ప్రేమలో ముంచెత్తి వుండేవాణ్ణి... ఆప్రేమలో నువ్వు కరిగి మధువై ప్రవహించి పోయేదానివి— అబ్బ! ఏమిచెప్పను...' — మొగకాకి తన్ను తాను మర్చిపోయి చెప్పుకుపోతూంది. ఆడకాకికి స్వప్నంచూస్తున్నట్టూ స్వర్గంచూస్తున్నట్టూవుంది. మొగకాకి ఆవేశం తగ్గేదాకా చెబుతూనేవుంది. ఆడకాకి వింటున్నంతసేపూ స్వప్నాన్ని స్వర్గాన్నీ చూస్తూనేవుంది. అంతా విని అలా అడిగింది—

'అయితే అన్ని తెలివితేటలూ అంత విజ్ఞానమూ వాళ్ళకు ఎలా వచ్చిందంటావు?...'

అపంతా యివాళ వచ్చిందికాదు. యుగయుగాల తపఃఫలం. యుగాలుగా మనిషి తప్పుచేశాడు. ఆవేదన అనుభవించాడు. పైపైకి పాకిపోతున్నాడు. మాటలా మరి!... ఒకసారి మనుషుల్లో బుద్ధుడు పుట్టాడు కరుణయొక్క స్వభావంలోని మాధుర్యాన్ని మనిషికి రుచిచూపించాడు. మనకూ మనిషికీ అదేతేడా!— మొన్న పురుగునో కుకరు దూకోను!— పాపం!— నొచ్చుకుంటుంది...' అంటే నువ్వు తెలుసుకున్నావా?— నీ ఆకలి నీది. అది ఏమౌస్తుందని తెలియదు. అది గిల గిల తన్నుకు లాడుతుందని నీకు తెలియదు. అందుకే నువ్వు తినేశావు.—నాకు తెలియదనుకో... కాని మనిషికి తెలుసు అతనిహృదయం ఆవేదన అనుభవించింది. అతను ఎంతో ముందుకు పోయాడు. తను హింసించడు సరిగదా చీమ లినంతటు తను నీళ్ళలోపడి కొట్టుకొంటున్నా చూడలేడు. అంతముందుకుపోయాడు మనిషి— అంది మొగకాకి !

'నువ్వు నాకు అన్నీ అబద్ధాలు చెప్తున్నావు' అంది ఆడకాకి.

'అబద్ధం కాదు. అంతానిజం...' అంది మొగకాకి.

"మరయితే 'వేటగాడూ పావురాలు' కథలో వేటగాడికి నువ్వుచెప్పిన కరుణ లేదుగా!..." అంది ఆడకాకి.

'అదా!—అది మనిషిలో స్వతహాగావున్న జంతుప్రవృత్తి... అది పోగొట్టుకోవడానికే కృషిచేశాడు. అది పోగొట్టుకుంటున్నాడు కాబట్టే మనకంటే ముందుకుపోయాడు. అతను అన్నీ పన్లూ ఆలోచించే చేస్తాడు. అతన్లో దయాదాక్షిణ్యాలు వుప్పొంగాయి— మొగకాకి అంటుండగా ఆడకాకి మధ్యలో అడ్డువచ్చి అడిగింది.

'నిజంగా మనిషిలో అంత మంచితనం వుందంటావా?'

'వుంది. ఖాయంగా వుంది. లేకపోతే మనకీ మనిషికీ తేడా ఏముంది? మనిషి తన తోటి మనిషిని ప్రేమించాడు. తోటిజీవాన్ని ఆదరించాడు. విశ్వవ్యాప్తంగా శాంతి అహింస లను వాంఛించాడు. వాటికోసం తపించాడు. దుష్టశక్తుల్ని ఎదుర్కొన్నాడు—ఇలా వుపన్యాసం చెప్పుకుపోతూంది. మొగకాకి

(తరువాయి 25 వ పేజీ)

చని యీ అన్యాయానికి నిష్కృతి ఏమిటి?... ఆమె మరణంలో నాబాధ్యత ఎంతో నాకంతు పట్టలేదు. క్షణికమయిన బలహీనతకు లోనయిన వరలక్ష్మి తన విజ్ఞానంవల్ల నా మాటల్లోని అంతరార్థం తెలుసుకోలేక ప్రాణంతీసుకుందని దానికి నేనెంతమాత్రం బాధ్యుడిని కానని విమల, రామం ఎంతో వాదించారు. అదీగాక అంతవరకు నేననుకుంటున్నట్లు విషంవల్ల కాదని— ఆమె గుండెజబ్బువల్ల మరణించిందని డాక్టరు చెప్పాడు. ఏమో!— నేనంత దారుణమైన వాగ్దానం తీసుకొనివుండకపోతే—మరి కొన్నాళ్ళామె బ్రతికివుండేదేమో! ఎంత సర్ది చెప్పుకున్నా నా అన్వేషణ ఓ నిండుప్రాణాన్ని అందులో ఔన్నత్యపు టంచులందుకున్న స్త్రీమూర్తిన్ని బలిగొన్న దనిపిస్తూనే వుంటుంది. ఈ పాపానికి నిష్కృతి కన్పించటం లేదు. కొన్నేళ్ళుగా హృదయంలో రేగుతున్న అగ్ని—యీ కాలక్షేపంలో మీముందు బయటపెట్టుకోవటం జరిగింది. వరలక్ష్మిని సాధనంగా ఉపయోగించుకొని తెల్సుకున్న సత్యం తర్వాత మా అక్కయ్య నిరీక్షణ ఫలించటంలో నిరూపించబడినా— అప్పుడు ఇప్పుడు—నాలో యీ సంతృప్తి మాత్రం మిగిలిపోయింది.' అని ముగించాడు జస్టిస్ గిరిబాబు.

బరువెక్కిన మాగుండెలు గాఢంగా నిట్టూర్చాయి. రకరకాల ప్రశ్నలెన్నో ఉదయిస్తున్నయి మాలో.—

ఇంటిలో లోపలకడుగుపెట్టిన ఓ నడివయసు వ్యక్తి, '... మళ్ళీ ఆగాథ గుర్తు తెచ్చుకొని నీవు బాధపడి యీ కుర్రాళ్ళని బాధపెట్టక పోలేక్లబ్బులో వున్నందుకు ఏ పేకాటో ఆడకూడదటర్రా!—' అన్నాడు చిన్నగా నవ్వుతూ.

'ఆబాధ ఓనాటికి తీరేదికాదుగదా! ... అదిసరే, యీయనే నోటెడ్ డివిజనల్ యింజనీరు, నామిత్రుడు అయిన రామంగారు—' అని గిరిబాబు ఆయన్ని మాకు పరిచయం చేసారు.

రామం అన్నాడు నవ్వుతూనే— '.. ఇన్నాళ్లకు మళ్లీ ఆనాటి సంఘటన గుర్తుకుచేసావు. నీకు తెలియని దింకొకటుందిసుమా! కంగారుపడనంటే చెప్తాను—'

గిరిబాబుతోపాటు మేమూ చకితులమయ్యాము 'అనుభవాల్ని జీర్ణించుకున్నాక కంగారెందుకు— చెప్పదేమిటో!...' అన్నాడు గిరిబాబు మార్దవంగా నవ్వటానికి ప్రయత్నిస్తూ.

'ఆనాడు నీబాధ చూడలేక విమల, నేను కల్సి ఆలోచించి డాక్టరుచేత అబద్ధం చెప్పించాము. లక్ష్మి గుండె జబ్బుచేత మరణించలేదు—' అని ఇంకా ఆయనేదో అనబోతుంటే, 'నిజంగానా!—' అని నోరుతెఱచి— 'అబ్బా!' అని గుండెలు పట్టుకొని కుర్చీలో వెనక్కివాలిపోయాడు జస్టిస్ గిరిబాబు.

అంతా షాక్ తిన్నట్లయ్యాము. వాసు వెంటనే హాస్పటల్ కు ఫోన్ చేసాడు. కొన్నేళ్ళనాటి సంఘటన ప్రభావం ఆయనపై ఇంకా పనిచేస్తూండటం మాకాశ్చర్యం కల్గించింది.

'ఇంకెక్కడి గిరిబాబు?— ఇన్నాళ్లూ యీ నిజాన్ని కడుపులో దాచినది యీనాడు నిన్ను చంపటానికేనా గిరీ!—' రామం గొంతులో దుఃఖోద్వేగాలు పొంగుతున్నాయి.

ఈహఠాత్సంఘటనకి మేమంతా భయంతో కపించిపోయాము—

ఆక్షణంలో నా కన్పించింది అకస్మాత్తుగా.. గిరిబాబు నిరీక్షించిన నిష్కృతి ఇదే కాదు కదా అని...

---

## యుద్ధం!

(12 వ పేజి తరువాయి)

చల్లని రంగుల చిత్రాలు ఎక్కువగా వేస్తూంటానని చెప్పి నన్ను చంద్రుణ్ణని పొగిడేవాడివికదూ. చంద్రుడిప్పుడు కృష్ణపక్షంలో పడ్డాడు అమావాశ్య దగ్గిరపడింది, అన్నాడు నవ్వుతూ సూరి.

'నిన్ను చంద్రుడనడం పొగడ్త కాదు. స్వయంవ్యక్తిత్వంతో ప్రకాశించలేకపోతున్నావనే హేళన.'

(నాకు గొప్ప దుఃఖం కలిగినపుడు ఎదుటి వ్యక్తిని అసత్యం చెప్పి అయినా గాయపరచందే ఉండలేక పోవడం నాతత్వం )

'అదుగో అప్పుడే మనమధ్య వైర వాతావరణం నిండిపోతోంది. ఇంత మంచి స్నేహితులం మనం. మన సమావేశాలు మటుకు విరోధులు కలుసుకున్నట్టే ముగుస్తుంటాయేం రంగా ?'

'మన వ్యక్తిత్వాలూ స్నేహం, ముఖస్తుతులతో లాంఛనాలతో పనిలేనంత ఎదిగిపోయాయి సూరీ,'

మామధ్య నెలకొన్న ఆనందంతో ఇద్దరం సింహావలోకనంలో పడ్డాం.

కొన్ని క్షణాలు గడిచాక 'మనం ఆఖరిసారి ఎక్కడ గడిపామో జ్ఞాపకం ఉందా రంగా ?' అనడిగాడు అతని రెప్పలు స్మృతుల బరువుతో మూసుకుని ఉన్నాయి.

ఆపూట మరిచిపోగలనా ? ఆ లోయలో ఇంకా పొద్దున్నప్పటికీ చలి పేరుకుంటున్న—

వర్ణించకుమరి. వెచ్చని బంగారు ఎండ తాగుతున్న ఆ కొండ కొమ్మల్ని చూసి నువ్వూ నేనూ అసూయపడ్డాం కదూ ?

అవును ఆనందం అసూయగా వ్యక్తం కావడం మనిషిలోని అల్పత్వాన్ని చాటుతుంది.

సూరి నవ్వాడు ఇంకా మనస్తత్వాల వెర్రిపోలేదన్నమాట. నిజ్జీ నిన్ను ప్రేమిస్తోందని నా వూహ.

'అబద్ధం' అన్నాను గట్టిగా (అనవసరం)

ఏమో నీకే తెలియాలిమరి ! అః ఇంకా తాగుతున్నావా ?

'ఇంకానా ? అంటే రోజూ తాగుతున్నాననా ? ఎప్పుడైనా ఒక ప్రయోజనాన్ని ఆశించి తాగుతానంతే. నువ్వు ? ఆ రోజు లోయలో నాతోబాటు మొదటిబుడ్డి పుచ్చుకున్నావుగదూ ?'

'అవును అదే ఆఖరిబుడ్డికూడా మళ్ళీ తాగలేదు.'

'మంచిపని చేశావు. ఆవేళ నువ్వు అనుభవంకోసం తాగుతున్నావనీ, కేవలం అనుభవం కోసం చేసే ఏపనివల్లా నువ్వు ఆనందాన్ని పొందలేవనీ కదూ అన్నాను నేను ?'

'అవును. అప్పటికే నా కాయ సగం దాకా ఖాళీ అయింది. దాంతో నాకు ధైర్యం వొచ్చింది. కల్లు తాగడం, సిగరెట్లు కాల్చడం, ఆఖరికి అన్నం తినడం— ప్రతీదీ అనుభవం కోసమే చెయ్యడం మీ రచయితల దగ్గిరే నేర్చుకోవాలనేశాను రంగా ఆ వేడిలో'

నేనేనా తక్కువ తాగినది? రచయితలు చెప్పేదాంట్లో లక్షోవంతు నేర్చుకోగలిగితే ఈ లోకం ఏనాడో బాగుపడేది! అన్నాను.'

'ఉండవలసిందే ఆ అహంభావం — అని నేనూ—'

'ఆత్మవిశ్వాసం అను— అని నేనూ—'

తెరదగ్గిర కిలకిల నవ్వూ, మా మధ్య ఆ కాస్త దూరాన్ని కూడా సహించలేక నేను సూరిపక్కన మంచంమీద కూర్చోవడం, నా చెయ్యో ఏదో తగిలి సూరికాళ్ళు హఠాత్తుగా కదిలి పోయేట్టు 'అబ్బా' అని మూలగడమూ ఒక్క సారే జరిగాయనుకుంటాను.

విజ్జీ చేతిలోని కాఫీ తొణికి ఆమె చీర కుచ్చెళ్ళమీద చిందింది.

'అక్కడ చేరావెందుకు రంగా? కుర్చీలో కూర్చోమని చెప్పి కాఫీ తెస్తూంటేను'

ఆ మాటలు పసిగుంటిన్నీ మంకెగించిన ముఖం పెడుతూ తన బాధ మరిచిపోయి నేరుగా కోపంలోకి దిగాడు సూరి. 'అవును మరి కాఫీ తెచ్చేదాకా ఆగలేక నేను పాలిస్తానని కాబోలు నా పక్కలో చేరేడు రంగ'

మా యిద్దరిలో ఎవరూ నవ్వకపోవడం చూసి సూరి సౌమ్యంగా 'స్నేహం స్వగ్గ రూపం దాల్చినపుడు కలిగే ఆనందం ముందు ఈ బాధ ఏపాటిది రంగా?' అని నా భుజాల మీద రెండుచేతులూ వేసి తనవైపుకి వొంచు కున్నాడు

స్నేహం ద్వైతరూపం దాల్చినట్టున్న ఆ సాన్నిహిత్యాన్ని చూసి ఆనందాశ్రువులు కారి పోతూండే మొహం తిప్పుకుంది విజ్జీ.

సూరి నెమ్మదిగా చేతులు జార్చేడు. విజ్జీ చప్పుడవుతుందేమో అని భయపడుతున్న కాఫీ కప్పుని కుర్చీమీద పెట్టింది. నేను తీసుకు న్నాను. వాతావరణంలో బిగువు సడలింది.

'నీ ఉద్యోగం ఎలావుంది రంగా?' — సూరి

'వలలా — బోనులా — అగ్నిగుండంలా — ధన దీనికంటె యుద్ధరంగం నయం. అందుకే యుద్ధానికి పోతున్నాను.'

"యుద్ధానికే!!" అని దురుగ్గా మొహం తిప్పింది విజ్జీ.

హఠాత్తుగా ఎక్కడి బలం వొచ్చిందో మోచేతులమీద కొంచెం ఆని కూర్చోగలిగేడు సూరి. 'నాకే నీ ఆరోగ్యం వుంటే హిమా లయాల్లో గర్జించేవాణ్ణి' అని రొప్పుతున్నాడు.

విజ్జీ భయంతో వణికింది. 'ప్రాణస్నేహితుణ్ణి మృత్యువునోట్లోకి వెళ్ళమనా సూరీ నీ సలహా. అన్నీ పాడు బుద్ధులు.' అంది.

'అందుకే ఇలాకుళ్ళిపోతున్నాను.' అన్నాడు వేదనా హిమకణంపడి వొణికిన పువ్వులాంటి నవ్వుతో. గిరుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయింది విజ్జీ.

'చూశావా? వెళ్ళి వోదార్చు' అన్నాడు సూరి.

విజ్జీ మనసులో కుతకుతలాడుతున్న అగ్ని పర్వతమేదో తెలిసినవాడిలాగే ఆమె వున్న ఒంటరి గదిలోనికి వెళ్ళాను.

విజ్జీ ఏడుస్తోంది.

'ఇదేమిటి విజ్జీ. నా మీద అభిమానము లేక కాదు అతను నన్ను యుద్ధానికి వెళ్ళ మన్నది—' అని ఏదో చెప్పబోయేను.

చివాలున లేచి కళ్ళు తుడుచుకుంటూ మె 'నాకు తెలుసు!'అని తుంచేసింది.

'నాకేమనాలో తోచటేదు. ఆమె నన్ను ప్రే-మి-స్తోంది...చిక్కే.'

చాలా అసమంజసమైన స్థితిలో ఇద్దరము కొంతసేపు నిల్చున్నాం. చివరికి ఆమే తనలో తను అనుకుంటున్నట్టు 'సూరి శత్రువు రోగం దాంతో అతను యుద్ధంచేసి నెగ్గితే చాలు, వేరే ఏ యుద్ధంలోనూ దిగక్కర్లేదు తను.'అని పలికి నెమ్మదిగా బయటికి నడిచింది.

యుద్ధానికి వెళ్తానంటున్నది నేనా, సూరా? నాకే అయోమయంగా వున్నాయి విజ్జీ చర్యలు.

తిరిగి సూరి కేబిన్ లోకి వొచ్చేను.

'అసలతను యుద్ధానికెందుకు వెడుతున్నా డో అడుగు సూరీ.' అంటోంది విజ్జీ.

'ఆరోగ్యంగా ఆనందంగా మరణిద్దామని చెప్పుసూరీ.'

'బావుంది రాయబారం. కాని అనాయాస మరణం ఒక కోరిక. అదే జీవిత లక్ష్యం కాకూడదు రంగా.'

'అదేలావుంచు యుద్ధరంగంలో చావు చవగ్గా దొరుకుతూవుందా యేం? ఏ కాలో కళ్ళో పోయి తిరిగొస్తే?'

నవ్వేను. 'చూశావా సూరీ. మన కార్యా చరణని భావుకత్వం నడిపిస్తూంటుంది. విజ్జీ ఆలోచనలు వాస్తవికతకి దగ్గరగానడుస్తాయి.'

'నన్నేం పొగడక్కర్లేదు...' అని ఏమో విజ్జీ అనబోతుండగా సూరి నవ్వుతూ అడ్డు పడ్డాడు.

'నిన్ను పొగడ్డవా? నిన్నాక్షేపించి తన్ను తానే పొగిడేసుకుంటున్నాడు రంగ.'

విజ్జీ నావైపు చురచురచూసింది.

ఏమి సౌందర్యం ఆ చూపులో! నేనూ సూరి ఆనందం పట్టలేక గలగల నవ్వుకున్నాం.

పసిపిల్లలా మా యిద్దరివైపు చూసి, క్షణం గంభీరంగా మొహంపెట్టి పక్కున నవ్వింది విజ్జీ —పాలచెంబు భళ్ళున పడేసినట్టు.

తర్వాత కొంతసేపు తేలిగ్గా మాట్లాడు కున్నాం.

నేను వెళ్ళడానికి లేచినపుడు సూరి నా వంక చూచిన చూపు ఈ జన్మలో మరచి పోలేను. కాని కొన్ని చూపుల అర్థాలు ఆ తర్వాత ఎప్పుడో తెలుస్తాయి మనకు. నాకూ అంతే జరిగింది.

ఇది వ్రాస్తున్న ఈ సమయంలో కూడా నన్నా చూపు కాలుస్తోంది.

విజ్జీ గేటుదాక వచ్చింది. ఏమయినా చెబు తుందేమో అని ఆగేను.

'నిన్నల్లా మన స్నేహాలోతేదు సూరి. కలవరింతలన్నీ నీగురించే' నిశ్చింతగావుంటే రవ్వంత ఆశవుండేదేమోగాని ఉద్రేకపడితే ఇహ అతను బతకడం కష్టేదే అని నా దగ్గర అన్నయ్య తేలిపోయాడుకూడా.' అంది విజ్జీ గేటు నానుకుని.

సూరిని చూడగానే నాకు కలిగిన అను మానమే అది. ఏం మాట్లాడేది? తలొంచు కున్నాను.

'నువ్వు యుద్ధానికి వెళితే మంచి స్నేహి తుడు దూరమయేడని వొహందుకూ, తనకి నీలా దేశసేవ చేసే వీలు లేక పోయిందని మరోహందుకూ కుములుతాడు సూరి.'

వెర్రినవ్వు నవ్వుతూ 'ఏమో అనుకున్నాను. నీవు కూడ గొప్ప మనస్తత్వ...'అనబోయేను

'దిక్కుమాలిన పీనుగుని. నాకేదో పొగడ్త ముష్టిపడేందే ఇక్కణ్ణించి వెళ్ళలేవా?' అని గిరుక్కున తిరిగి లోపలికి పోయింది విజ్జి

గుండె చెరువైపోయి ఆమె పోయినవైపు చూస్తూ నిల్చున్నాను

(గొప్ప దుఃఖాన్ని ఆడవాళ్ళు ఆత్మనిందచే వ్యక్తం చేసుకుంటారు.)

విజ్జి మనసులో చెలరేగుతున్న యుద్ధము ఏమిటో?

నన్ను కాదు; విజ్జి సూరిని—ప్రేమిస్తోందా?

(లేక తాను ప్రేమించగలనన్న భావనని మాత్రమే ప్రేమిస్తోందా? కాకపోతే మృత్యుముఖాన ఉన్న వాణ్ణి ఛ ఛ మనస్తత్వ విశ్లేషణంత కసాయి పని ఇంకోటి ఉండదు.)

* * *

ఇది జరిగిన మూడోనాడు, ఆర్డర్సు వొచ్చేయి, జాయినవడానికి అట్టే వ్యవధిలేదు. ముందు సూరినీ విజ్జిని చూడాలి. కోనసీమ పోయి మిత్రుల్ని కలవాలి. అమ్మయిచ్చే ... అవిడ వాత్సల్యం కూరిన ... పచ్చళ్ళని తీసుకోవాలి. గోదావరి అలలుపాడే విజయగీతిక వింటూ పోవాలి.

సహోద్యోగులకి చిన్న పార్టీ ఏర్పాటు చేసి ఆ సందర్భములో మాట్లాడేను.

'ఈ యుద్ధం మన స్వాతంత్ర్యానికి సవాలు కనకనే దేశమంతా యుద్ధరంగమే. జాతి జాతంతా సైనికులే. మన శత్రువు చైనావాడు మాత్రమే కాదు. అజ్ఞానం, దారిద్ర్యం వాటి ఫలితాలు కూడా కాబట్టి నా లాటి వారికి మాత్రమే యుద్ధంలో పాల్గొని శత్రువు నెదిర్చే అవకాశం లభించిందని భావించకండి మీ అందరికీ ఆ ద్వారం తెరవబడే వుంది...'

ఆ సాయంకాలం నాకు ఫోనొచ్చింది. తీరా వెళ్ళి రిసీవరందుకుంటే ఎవ్వరూ పలుకక సన్నని ఏడుపు వినబడింది.

'ఎవరూ? విజ్జి!'

'ఊఁ — అంతా అయిపోయింది — సూరి మన్ని దగా చేసేసేడు—'

'ఆఁ !!!' బ్రాన్పడిపోయి యాంత్రికంగా రిసీవర్ పెట్టేసి బాబూరావింటికి నడిచాను.

గదిలో పడుకునివుంది విజ్జి. నేను రాగానే లేచి కూర్చుంది. తెల్లచీరలో సైతం శోకమూర్తిలా కనిపించింది. బొట్టూ, గాజులూ లేవు వాలుజడ వొదులుగా కొప్పుగా మారి పోయింది.

విజ్జి చర్యలు ఎంత అర్థవంతాలైనవి! సమాజం తన భర్తగా ముద్రవేసిన తను పోయినప్పుడు లేదు గాని తాను మనసిచ్చి తను పోగానే అయిదువ చిహ్నాలు తీసేసింది.

'ఎప్పుడు పోయాడు?'

'రాత్రి పన్నెండింటికి.'

'నిన్న' 'నేటి'ని ప్రసవిస్తూ మరణించిన తరుణంలో! చాలా సేపు మౌనంగా గడిచింది

'ఆర్డర్సు వొచ్చేయి.'

"వెళ్ళు"

— మళ్ళీ నిశ్శబ్దం.

'వెళతావా?'

'వెళ్ళక? నిన్నటిదాకా నాకిక్కడవుండేన ఒక్క బంధమూ తొలగి పోయిందిగదా.'

నిశ్శబ్దం

విజ్జి నాకు బంధం కాదనే అర్థాన్ని ధ్వనించేనా?

'చాలానిర్దాక్షిణ్యంగా మాట్లాడుతున్నాను గదూ?'

'లేదు. మాటలు నీ మనసులోని బాధని దాచలేవు.'

మళ్ళీ మౌనం భరించలేక పోతున్నాను.

'యుద్ధానికి వెళ్ళాలన్న నా ఉద్దేశంలో నిన్నటిదాకా ఉన్న స్వార్థం ఇవాళ ఇగిరి పోయింది విజ్జీ. నా వ్యక్తిత్వాభివృద్ధికి అటంకాలుగా వున్న పరిస్థితులమీద తిరుగుబాటుగా యుద్ధానికి వెళ్ళాలనుకున్నాను. మృత్యువు అసాయం సామూహిక జీవనం ఏకాకితనం— ఈ అనుభవాల్ని అన్వేషిస్తూ యుద్ధానికి వెళ్ళాలనుకున్నాను. కాని ఇప్పుడు...'

విజ్జి పొడి ఆరిన కళ్ళలో ఏదో ఆత్రుత తొంగిచూసింది.

'సూరిమరణం నాకో పాఠం. ఇప్పుడు నేను యుద్ధానికి వెడుతున్నది నా జాతి పిలుపు వినబడి.' అని పూరుకున్నాను.

విజ్జి నిట్టూర్చింది. "అవన్నీ నాకు అర్థము కావు. తల్లిదండ్రుల్నీ, భర్తనీ పోగొట్టుకున్నాను. అన్న చూద్దామా ధనవంతుడు. ఇహ నా అవుసరం ఉన్న మనిషి కనబడ్డు. చివరికి సూరి దొరికి అంతలోనే మాయమయి పోయేడు. సేవ చెయ్యాలన్న తృష్ణని నాలో రగిల్చి పోయేడు. నిరాశతో యుద్ధము చేశాను. నర్సుగా ట్రయినింగు పొందదల్చుకున్నాను '

మరికొంతసేపు మౌనంగా మాట్లాడుకున్నాం. మాటలతో మూగివాళ్ళము అనిపించుకున్నాము. మా ఇద్దరిలో కలుగుతున్న భావాలు మాటల్లో చెప్పలేనివి చెప్పకుండానే ఇద్దరికీ అర్థమవుతున్నవి.

అగ్గిపుల్లలాటి జీవితం సూరిది. తాను కాలి మమ్మల్ని వెలిగించాడు.

చివరికి సెలవు తీసుకుంటూ 'నీ ఆదర్శం గొప్పది విజ్జీ. యుద్ధంలో గాయపడినపుడు తిరిగి నీ దగ్గరకే వొస్తాను.'అని చేతులు జోడించాను.

నవ్వింది విజ్జి — ముసురుని చీల్చుకొచ్చిన సూర్యకిరణంలాటి నవ్వు.

---

చదవండి — చందాదారులుగా
చేరండి.
ఆంధ్రుల అభిమాన పక్షపత్రిక
చుక్కాని
సాలు చందా 4-50 విడిపత్రిక 20 నయాపైసలు

# 'కాకమ్మ కథ'

(9 వ పేజీ తరువాయి)

ఆడ కాకికి చాలాసార్లు అనుమానాలు వచ్చాయి సందేహాలూ సంశయాలూవచ్చాయి మొగకాకితో వాదించింది. మొగకాకి ఏదో ఆవేశానికి లోనై ఇలా అంటూందనీ ఆనకుం టుందనీ ఆడకాకికి అనిపించింది. ఆవిషయాన్ని వ్యక్తంచేసింది.

'అలా అనకు...ఇది ఆవేశంకాదు. నాకు హృదయంలేదని రమణీయమైన విషయాలనూ భావాలనూ స్థితులనూ అర్థంచేసుకోగల సత్తా, అందుకు కావాల్సిన హృదయమూ నాకు లేవనే ఆవేదన తప్ప మరోరకమయిన ఆవేశం నాకులేదు. నిజంగా మనిషి ముందుకు వెళ్ళాడు, అతను మనకంటె కొన్నివందల మెట్లు పైనున్నాడు. నేను నా కళ్ళారా చూశాను. మొన్ననోక పున్నాగచెట్టుకొమ్మ మీద కూర్చున్నాను. అది శరదృతువులోని మధ్యాహ్నం! మనిషి ఆ మధ్యాహ్నపు తెల్ల దనాన్ని ప్రియురాలి పలువరుస ధవళిమకు పోల్చుకుంటాడు. నిజంగా అంత అందం గానూ వుందా మధ్యాహ్నం ఒకలేత గులాబీ రెమ్మ, ఒకకొమ్మ తమలపాకుచిలక మట్టి అందిం చింది. ఒకచెలికాడు, వలపులరేడు, పూల బాణాల వాడు అందుకొని చిరుచిటిక విసిరాడు గులాబిరెమ్మ కిలారుమంది. విలుకాడు కరగి పోయాడు... చూసి నేనేమైపోయాను!... అలానే మిగిలిపోయాను, కరగిపోవడానికి హృదయంలేక. మరోసారి...ఇంకా తన అను భవాలు చెప్పబోయింది మొగకాకి.

'అయితే యింతకూ ఏమిటంటావు?...' అంది ఆడకాకి.

...ఏముంది— మొత్తానికి మనిషియొక్క మానసికస్థాయి ఒకస్థితిని అందుకుంది అం టాను— రసహృదయం, కరుణాస్వభావం, భావనాబలం మొదలయినవి అతనిసొత్తు. ఈ ప్రపంచంలో మనకు భయంలేదు. మనకు అతని వల్ల ఏలాటిహానీలేదు — ఇది నేను తెలుసు కున్నాను—' అంది మొగకాకి.

చెట్టుమీది కొమ్మల మధ్యవున్నా గూడులో కూచున్న తల్లికాకి వింది. అనుభవంతో తలనెరిసిన ముసలి మూగ తల్లికాకి విని కళ్ళ వెంట రెండు నీటిబొట్లు రాల్చింది. ఆ నీటి బొట్ల బరువు యవ్వనంలోవున్న మొగకాకి చూడలేదు— తెలుసుకోలేదు. నాకు నోరు లేదు— నా అనుభవం నీకెలా చెప్పను— అయ్యో!—' ఇదీ ఆనీటిబొట్లలోని బరువు—

చల్లని గాలివీచింది. జారబోయిన వాన నీట్టు ఆకుల కొసల్లోంచి పులకించి జలజలరాలి చెరువునీటిని ముద్దుపెట్టుకున్నాయి. చెరువు ప్రేమతో కౌగలించుకుంది. పడమటిదిక్కున రోజులా కృంకుతూ కొత్తగా ప్రకృతికి రం గులు పూశాడు సూర్యుడు కొమ్మమీది రెండు కాకులూ కూడ బలుక్కుని ఎగిరి పోయాయి మేఘాలు అంచుల తెల్లదనంతో కిలకిల నవ్వాయి. ఇంద్రధనుస్సు నిదానంగా కరిగి ఆకాశమంతా ఆవరించింది. ఆ సంధ్య ఒక కమ్మని స్మృతి. ఆ వెలుగు ఒకతియ్యని రాగం. ఆ ప్రకృతి కిలకిలలు ఒక చక్కని తాళం.

ఆ కాశంలో ముగ్గులు కొడుతూ కాకులు అన్నీ మర్చిపోయాయి. మొగకాకి గుసగుస లాడింది. ఆడకాకి సిగ్గులువోయింది. నీ కిది తెలుసా!— మనుషుల్లో స్త్రీని ప్రకృతనీ మొగ వాడిని పురుషుడనీ అనుకుని ఆనందిస్తారు!—' అంది మొగకాకి!

"'మొగ' ఏమిటే?—" అడిగింది ఆడకాకి'

"'మొగ' అంటే 'మగ' ఇప్పుడంతా అలానే అంటున్నారు—

ఆడకాకి మరోప్రశ్న అడగకుండా సుఖ పడింది. మొగకాకి మరిమాట్లాడకుండా జోడై ఎగిరింది.

సంజ వెలుగులో చీకటి చొచ్చుకునేవేళ రెండూ గూటిని జేరుకున్నాయి; ముసలి మూగ తల్లి కాకికి ప్రాణాలు కుదుటపడ్డాయి.

మర్నాటిపొద్దున తెల్లవారింది. తూరుపు కొసలో సూర్యుడు పెద్దగా వెలిగాడు. అది ఎర్రరంగు గుండ్రటిమంట. ముసలితల్లి కాకి తొంగిచూచింది. సూర్యుడి ఎరుపుదానికి ప్రత్యేకంగా వుంది. ఆ ఎరుపు చూసేప్పటికి దానికి పసితనంలో తనకొడుకు నోరుతెరవడం గుర్తొచ్చింది. మొగకాకి నిద్దర్లేచింది. తల్లి కాకి చూసి ముచ్చటపడబోయింది. ఒక కన్ను దిరింది. రెండు కళ్ళూ చల్లబడ్డాయి. కొంత ఆవలించింది. కొంత నడలింది చల్లదనం నీరై కురి సింది. సూర్యుడు తెల్లనై జరిగాడు. మబ్బుల రంగులు కరిగి వెలవెల లయ్యాయి. కాలం చక్రభ్రమణంచేస్తూ మబ్బుల్ని రాచుకుపోయి నట్లుంది.

'పొద్దెక్కింది—మరిలే—' మొగకాకి ఆడ కాకిని లేపింది.

'మరే—తెల్లవారింది—' అంది లేచి ఆడకాకి

'తెల్లవారింది!!' అనుకుని మరీ ఏడ్చింది ముసలికాకి.

రెండు కాకులూ ఎగిరిపోబోతూ తల్లితో తిండికోసం వెడతాం!—'అన్నాయి.

"'వెడతాం' కాదు. వెళ్ళొస్తాం!— కాళ్ళ పోతే వద్దేవద్దు. తిండిలేక చద్దాం—" మూగ బాసలో తల్లి అని కాళ్ళమీద బరువుగా గంతింది. మూగబాస 'వెడతా' మన్న కాకు లకరాదు. రివ్వున ఎగిరాయి. గాలి జుయ్య మనే చప్పుడు తల్లికాకికి మిగిల్చింది. ఆ చప్పుడు వినలేక తల్లికాకి ఏ యిందో!—

కాకులు ఎగిరాయి, చాలాసేపు కబుర్లు చెప్పుకుంటూ ఎగిరాయి. తిండి దొరకలేదు. ఎండ ఎక్కువయింది.

'ఎండ చిటచిట లాడుతుంది—కదూ!—'

'మరే—ఇంకా తిండి దొరకలేదే!—'

'ఎండకు దడిస్తే తిండి దొరకదు—ఆడుతూ పాడుతూ ఎగురుదాం. అలుపుండదు—'

"సరే..."

ఆడకాకి పాడింది, మగకాకి ఆడింది. అలుపుచ్చి పోయాయి.

"ఎండకూడా బాగానేవుంది కదూ!—"

"మరే — బాగానేవుంది. తిండి దొర కాలి!—"

"ఆడితే పాడితే సరిపోతుందా!..."

నవ్వింది ఆడ కాకి — "ఓహో పాగా మాట్లా డావే!" అనేది ఆ నవ్వుకు అర్థం.

అలిసి ఒకకొమ్మన కూచున్నాయి. దూరాన ఏదో పేలింది. అదిరి లేవబోయింది ఆడ కాకి. "అదరకు— పగలు సగమయింది—అదిగుప్త—" అంది తనూ అదురుతూ మగకాకి—

'ఆ చప్పుడు మనవాళ్ళకేనా వినుకున్నా!—'

'మనకు హానివుండదని వాన వెలిసిన నిన్న చెప్పలా!—'

'మరే చెప్పావు!— గుర్తుంచుకోడంకూడా చేతకాదు—' అంటూ ఆడకాకి గుర్తుతెచ్చుకుంది. తనుచూసిన స్వప్నం— తను చూసిన స్వర్గం.

'ఆ స్వప్నమూ, ఆ స్వర్గమూ ఏమిటికి!—'

'అహా!—రామరాజ్యంలోని స్వభావం— మనోజ్ఞమై కొంతవరకూ భూలోకమయ్యే—'

'నాకూ బాగుంది—'

'తననడంది కూడా అందంగా వుంటుంది చూశావా?'

'అవును చూశా! — ఎంత అందంగా వుందది!—'

'నిన్నటి నీ సందేహాలు తీరలా!—'

'నాకూ అనుభవానికి రానీ!—'

'నాకు అనుభవానికి వచ్చిందేమిటి?—'

'చూద్దాంగా—'

'సరే—మరి తిండికి పద—మూగ ముసలి కాకి ఏడుస్తుంది—'

'నీకూ జాలివుందే—'

'అదేమిటో నీకూ నాకూ తెలియదుగా!— నాచిన్నప్పుడు మూగ కాకి నాకు తిండి పెట్టలా!—మరి నేపెట్టొద్దూ!—'

'నీకు ఆలోచనుందే—'

'దీనికి ఏవీ అవసరంలా!—మనిషి మనకన్న ముందుకు పోయాడు—' అంది మొగకాకి

'పద తిండికి—'

ఎగిరాయి. చెమటకు తడిశాయి.

'ఏన్నాళ్ళమూ లేంది ఏమిటది. పొట్ట మరో పక్క కోరిగిందే!—' అంది ఆడకాకి.

'పద!—'

ఆటలయినాయి. పాటలయినాయి. ఎగురుతున్నాయి. అలసిపోనాయి. ఎవ్వరి నడుమంతో దూరపు మనుగు...'

'అవుగో బియ్యం — ఆరేసుకున్నాడు మనిషి—' అంది ఆడకాకి. మొగకాకి సంతోషించింది...

'చెట్టునీడన చాలామంది కూచున్నారు... బుగులు బుగులుగావుంది...' అంది మొగకాకి.

'బుగులెందుకు? — మనుషుల్లో బుద్ధుడు పుట్టలా—' అంది ఆడకాకి స్వప్నాన్నీ స్వర్గాన్నీ గుర్తు చేసుకుంటూ!—

'అవును! నిజమే మరి!—నాలో ఈ బుగులెందుకు?'

'మనకెన్ని కావాలి!—గుప్పెడే గా—చాలా వున్నాయి. కరుచుకురా!—'

'అలాగే—' అంటూ మొగకాకి నింగి నుండి కిందకు దిగబోయింది. ఎందుకయిన కొద్దీ ఆడకాకికి భయమే అయింది. 'ఎందుకో!—' అనుకుంది. 'భయమవుతూంది' అంది. 'నిన్న విడిచి నేనుండలే' ంది — నేను చూస్తూనే వుంటా!— దూకవద్దు!— నా ప్రాణం గుప్పెట్లో వుంటుంది!— అబ్బ!— నే వదిలి పోతా!—' అంది.

'స్వప్నమూ స్వర్గమూ చూశావుగా— ఎందుకా భయం. ధైర్యం తెచ్చుకోవాలి!— ఇప్పుడు రామా—' మొగకాకి ఆడకాకికి ధైర్యం చెప్పి దూకేసింది. నేలకు దిగేముందు మూడుసార్లు చెట్టుమీద గుండ్రంగా తిరిగింది. చెట్టుకింది మనుష్యుల్లో ఓ మనిషి చూశాడు. కాకి నేలకు దిగుతూండగా అన్నాడు.

'అదుగో వస్తూంది—నిన్న గూడా కరుచుకు పోయింది. దీనికి తెలివి మనిషిని మించి పోయిందే—చూడు— నాగురి... గిరగిర తిరగాల— ఒకే దెబ్బ!— తప్పినా— పంగల కొమ్మ యిదే ముట్టును—ఇది ఆస!—'

పక్కవాడు 'ష్' అన్నాడు. అందరి కళ్ళూ రెండింతలైనాయి. కొందరి కళ్ళు 'క్విడ్ మొహా'లున్నాయి.

కాకి కా మాటలు వినబడ్డాయి. భాషరాక అర్థం కాలేదు. భాష తెలిసుంటే నిన్న వదులుకు పోయింది నేగాదని చెప్పేదాన్నే మోకుంది. నాగ్గా వచ్చింది చాలదుగాక కావులే అని బతిమాలేదాన్నను కొంది — కొట్టమాక — చచ్చిపోతా— ఆడకాకి కొట్టుకు లాడుతుంది. నేను గిలగిల్లాడతాను, ముసలిమూగ తల్లికాకి చచ్చిపోతుంది— అంటూ ఏడిచుండేదాన్నను కుంది. దానికా భాష తెలీలేదు. దానికాభాష అర్థంకాలేదు—

నేరుగా వచ్చి నేలవాలింది. ఆవ పెట్టిన వాడి గురి తప్పలేదు. రెండింతలైన కళ్ళు నాల్గింతలై వుత్సాహాన ఎనిమిదింతలైనాయి.

వాడు విసిరిన విసురుకు ఎదురుతిరిగి నిలిచి పోలేని గట్టి గులకరాయి కాకి కణతను అంత విసుర్లోనూ తగిలి ఏడుస్తూ నేలమీద పడి పోయింది. కాకి గిరగిర మూడుచుట్లు తిరిగి మూడుసార్లు నింగినిచూసి మూడుసార్లు ఎగర బోయి చాతగాక టపటపా నేలనే కరుచుకుంది. నింగిలో ఆడకాకి గిలగిల్లాడుతూ అల్లాడుతూ గాలికి తేలాడుతుంది. తన బలాన్నంతా నేల మీది కాకికి యిచ్చేయాలని ఆవేదన— ప్రపంచంలోని బలమంతా నేలమీది కాకికే రావాలనే వ్యథ. అంత బలంతోటే ఆ కాకి నేలనుంచి తన కాకికి ఎగిరావాలనే కోర్కె— కాసేపు కాకమ్మ ఏడ్చింది. కాసేపు అర్థంలేకుండా అవకాశంలో తల్లడిల్లింది— పిట్లో కొట్టుకు పోయే చీమకు గడ్డిపోచలా తన మగకాకికి ఏమున్నా ఆధారం దొరకగూడదూ!—

పంగలకొమ్మ పక్కనపెట్టి విజయోత్సాహాన నిటారు వెదురుకర్ర గట్టిదొకటి ఏరుకు పట్టుకొచ్చాడు. అందినన్ని గట్టిరాళ్ళు పట్టుకున్నారు మిగిలిపోయినవాళ్ళు, బలం పుంజుకుని కాకి ఎగరబోయింది. దాని నడ్డిరగకొట్టి రోగం కుదిరిందన్నాడు కర్రగలవాడు. రాళ్ళ బడినవ్వారు తక్కినవాళ్ళు కాకి కొన ప్రాణంతో కొట్టుకులాడ్డం చూడగా దాని రోగం పూర్తిగా కుదిరినట్టు లేదనిపించింది కొంతమందికి ఆలోచించగా — కాసేపు డొక్కలు కొట్టుకున్నట్టు గాలిపీల్చుకుంది మగకాకి ఆ దడతగ్గిపోయేట్టు గంపెడురాళ్ళు మీదకొచ్చిపడ్డాయి. డొక్కకి కొట్టుకో లేదు. రోగం పూర్తిగా కుదిరినట్టు తృప్తి పడ్డారు. అందరూ, తలొకసారి కర్రను చేతుల్లోకి మార్చుకుంటూ రోగపరీక్ష చేస్తున్నారు. అందరి మొహాల్లో మందహాసమే!

నింగిలోని ఆడకాకిలో లక్ష ఆలోచనలు, గాలికి తేలబాడుతున్నా పగల్లేదు. కొంతసేపు ఏవీ గుర్తుకురాలేదు. కొంతసేపు స్వర్గమూ స్వప్నమూ గుర్తొచ్చాయి. అప్పుడు మాత్రం కళ్ళవెంట నీళ్లుగూడా వచ్చాయి.

దానికి వుండుండి పావురాలూ వేటగాడి కథ గుర్తుకొచ్చింది. మొగపావురం వల్లో

చిక్కుకుని చలికి బాధపడే వేటగాడికి ఆహారం కమ్మని ఆదేశించగానే చటుక్కున ఆడ పావురం మంటలో దూకడం గుర్తువచ్చింది. దాంతో పాటే వేటగాడి మనసు మారిపోవడమూ గుర్తువచ్చింది. తనలా ఎందుకు చెయ్యకూడదు!—ఆలోచిస్తూ నిల్చుంది ఆ కాకి, అప్పటికే వేలకాకులు దాని చుట్టూ వలయాలుకొడుతున్నాయి. తన ఆలోచన వాటికి చెప్పింది ఆడకాకి ఏడుస్తూ— అన్ని వేల కాకుల్లోనూ ఏ ఒక్కటీ అందుకు ఒప్పుకోలేదు. పైగా అలా చెయ్యడాన్ని నిరసించాయి కూడా!— ఆడకాకి వినలేదు.

అన్ని కాకులు అలా తిరుగుతుంటే ఆ కాశానికి మసిబట్టినట్టయిపోయింది. ఆడకాకి నిర్ణయించుకుంది అలా చెయ్యడానికి అలా చేస్తే చెట్టుకింది అందరి మనసూ మారిపోతుంది!—

ఆడకాకి రెక్కలల్లార్చడం మానేసింది. అంతెత్తునుండి నేలకు విరుచుకుపడుతూంది. గాలి తూంది. బలం చాల్లేదు. నేలమీద పడేప్పటికి కొనప్రాణం మిగిలిపోయింది. చెట్టుకింది మనుషులంతా కొనప్రాణాన్ని విదిలిస్తూ వేడుకచేసుకున్నారు. కొనప్రాణం పోబోతుండగా కాకి అనుకుంది "బోయవాడు మారెనే!"

కాకు లరిచాయి. ప్రళయమొచ్చినట్టు గోడుపెట్టాయి. వాటి అరుపుకు నిజంగా ప్రళయం రావాలె? వాటి వుసురుకు నిజంగా ప్రపంచం కరిగిపోవాలె!— ప్రళయం రాలేదు. ప్రపంచం కరగలేదు.

కాలం కసిగా కదులుతూంది. మన్నుతిన్న పాములానో మరికొంత నిదానంగానో కదులుతూంది. అది నిదానంగా తిరగడానికీ విసురై తిరగడానికీ భేదమేదీ!— యుగాలు తిరిగాయి. అందులో భాగాలు తిరిగాయి. సంవత్సరాలు తిరిగాయి. వాటిలో భాగాలు తిరిగాయి. కొత్తదేముంది!— దేన్ని మాసుకోవాలో!— ఎందుకు అదరి పోవాలో!— ఏమున్నది గర్వకారణం!— రంగులరాట్నాన్నించి దూకినట్లు కాలాన్నుంచి గెంతగలిగితే!—



# కవి

ముదిగొండ శివప్రసాద్

ఎవరో హో - ఎవరో హో
ఇంద్రియ కోనార్కునం
హస్త ధారిణై భ్రాంతిమ
దాలంకారము వ్రాతువు?

శబ్ద సరసిలో లేచిన
అర్థారుణ పంకజమా
పద్యాటవిలో తిరిగే
భావుక పాంచాననమా

శబ్దమహాకాశాంత ర
సంచారిత, జ్యోతిర్మయ
భాషాసలమున లేచిన
భావుక వైదిక కీలా!

సాహిత్యోపలము పైని
సౌందర్యము పిండిపేసి
మధురధ్వనితో చెక్కిన
మహాశిల్ప సామ్రాట్టు!

వివిధరసార్ద్రవ వర్ణం
బుల లేఖిని నద్ది దిద్ది
కావ్యభిత్తికను వ్రాసిన
దివ్య చిత్ర నిర్మాతా!

శబ్ద విపంచీ నిర్గత
అర్థి కరాగ స్రష్టా
పద పద నిర్గత భావ మ
హా నాట్య కళా ధురీణ!

శోకానికి శ్లోకాలను
చిత్రించిన వాల్మీకీ
నాకీ బాష్పములగంట
మద్దిన వ్యాసమహర్షీ!

జాతీయాగ్నిని రాలిన
రఘువంశపు కళాస్రష్ట!
వేయిపడగలెత్తిన పా
శ్చాత్యరిపూ, విశ్వనాథ!

కవిబ్రహ్మా! కవివిష్ణూ!!
కవిదేవా!!! మహేశ్వరా!
సగర భారతీసించిత
గంగారస భగీరథా!

స్వాతంత్ర్య పరిరక్షణకు
సర్వసంపదను సమీకరించండి